ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 16-09-2026 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

**1.** ప్రస్తుతం ప్రపంచంలో ఎన్ని అస్థిర పరిస్థితులు ఉన్నా భారత్ మరింత అభివృద్ధి చెందడం ఖాయమని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ధీమా వ్యక్తం చేశారు.

2. వ్యక్తి నుంచి వ్యక్తికి జరిగే యూపీఐ చెల్లింపులపై ఎటువంటి రుసుములు ఉండవని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.

3. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

4. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో నిన్న రాత్రి జరిగిన రెండో టి20 అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లో భారత్- ఆఫ్ఘనిస్తాన్‌పై 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

---

**JAISHANKAR - ICWA**

సొంత నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ, వ్యూహాత్మక స్వతంత్రతపై నమ్మకంతోనే ప్రపంచ వ్యవస్థకు భారత్ కట్టుబడి ఉందని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ స్పష్టం చేశారు. నిన్న ఢిల్లీలో జరిగిన 'ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ వరల్డ్ అఫైర్స్ ' 25 ఏళ్ల వేడుకల ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రపంచంలో ఎన్ని అస్థిర పరిస్థితులు ఉన్నా భారత్ మరింత అభివృద్ధి చెందడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గడిచిన పదేళ్లలో భారత దౌత్యం,

ఆర్థిక వ్యవస్థ , దేశీయ సామర్థ్యాలు ఎంతగానో పెరిగాయని , ఇవి ప్రపంచ దేశాలతో మన సంబంధాలపై సానుకూల ప్రభావం చూపుతున్నాయని అన్నారు. భారత దౌత్య విధానానికి - శాంతి, అభివృద్ధే ఎప్పుడూ ప్రధాన లక్ష్యాలని మంత్రి స్పష్టం చేశారు.

బైట్: **JAISHANKAR**

**NSD**

**GOVT - UPI**

వ్యక్తి నుంచి వ్యక్తికి జరిగే యూపీఐ చెల్లింపులపై ఎటువంటి రుసుములు ఉండవని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. బదిలీ చేసే మొత్తంతో సంబంధం లేకుండా యూపీఐ ఉచితంగానే కొనసాగుతుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. వినియోగదారులకు సేవలు ఎప్పటికీ ఉచితమేనని, యాప్ సంస్థలు ఎటువంటి ప్లాట్‌ఫామ్ లేదా ఇతర రుసుములు వసూలు చేయకూడదని ఆదేశించింది. వ్యాపారులకు చేసే 2,000 రూపాయల లోపు చెల్లింపులు, చిన్న వ్యాపారులకు ఇచ్చే మినహాయింపుల వల్ల దాదాపు 96 శాతం వ్యాపార లావాదేవీలపై ఎలాంటి ప్రభావం ఉండదని తెలిపింది. 2,000 రూపాయల కంటే ఎక్కువ విలువైన కొన్ని నిర్దిష్ట వ్యాపార లావాదేవీలకు మాత్రమే మర్చెంట్ డిస్కౌంట్ రేట్ వర్తిస్తుంది. ఇది ప్రభుత్వం లేదా NPCI వసూలు చేసే పన్ను కాదని , వ్యవస్థ నిర్వహణ కోసం బ్యాంకులు , యాప్ సంస్థల మధ్య పంపిణీ అవుతుందని తెలిపింది. నెలవారీ లక్ష రూపాయల వరకు చెల్లింపులు పొందే చిన్న వ్యాపారులకు ఎమ్‌డీఆర్ జీరోగా ఉంటుంది. 2,000 రూపాయలు దాటిన లావాదేవీలపై 0.4 శాతం ఎమ్‌డీఆర్ విధిస్తారు. అలాగే 75 రూపాయలు వేలు అంతకంటే ఎక్కువ లావాదేవీలపై గరిష్ఠంగా 300 రూపాయలు మాత్రమే పరిమితిగా నిర్ణయించారు. రైల్వే , టెలికాం, ఇన్సూరెన్స్, ఇంధన రంగాలకు 2,000 రూపాయలు దాటిన చెల్లింపులకు కేవలం 5 రూపాయల ఫ్లాట్ రుసుము ఉంటుంది. ఈ ఎమ్‌డీఆర్ భారాన్ని వినియోగదారులపై మోపకూడదని బ్యాంకులకు సూచించారు. వసూలైన ఎమ్‌డీఆర్‌లో 5 శాతం నిధిని చిన్న వ్యాపారులలో యూపీఐ

వినియోగాన్ని ప్రోత్సహించడానికి కేటాయిస్తారు. వచ్చే నెల 15 నుంచి ఈ నూతన విధానం అమలులోకి రానుంది.

**NSD**

## INDIA-US JOINT EXERCISE:

భారత్, అమెరికా దేశాల మధ్య 22వ ఎడిషన్ సంయుక్త సైనిక విన్యాసాలు 'యుద్ధ్ అభ్యాస్' నిన్న ఉత్తరాఖండ్‌లోని ఔలీలో ప్రారంభమైంది. ఔలీలోని ఫారిన్ ట్రైనింగ్ నోడ్‌లో ఈ విన్యాసాల ప్రారంభోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సైనిక విన్యాసాలను ఉత్తరాఖండ్‌లోని ఔలీతో పాటు రాజస్థాన్‌లోని మహాజన్ ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్‌లో ఒకేసారి నిర్వహిస్తున్నారు. ఇరు దేశాల రక్షణ భాగస్వామ్యాన్ని పటిష్టం చేస్తూ , సైనిక సమన్వయాన్ని పెంచడం ఈ విన్యాసాల ముఖ్య ఉద్దేశం. పర్వత ప్రాంతాలలో ఇటువంటి సైనిక విన్యాసాలకు ప్రాధాన్యతనిస్తూ, సమగ్ర యుద్ధ గ్రూప్‌ల నిర్వహణ కోసం ఇరు దేశాల సైనిక సామర్థ్యాన్ని పెంచడమే లక్ష్యమని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ఈ విన్యాసాలలో ప్రధాన అంశంగా ఉంది. నిఘా కోసం డ్రోన్లు , స్వయంప్రతిపత్తి వ్యవస్థలను వాడటంతో పాటు ఆధునిక ఆయుధ వ్యవస్థల ప్రదర్శన మహాజన్ ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్‌లో జరుగుతుంది. ఈ శిక్షణలో రెండు వైపులా దాదాపు 600 మంది చొప్పున సైనికులు పాల్గొంటుండగా , భారత సైన్యానికి చెందిన మేజర్ జనరల్ అమరేష్ గుంజన్ , అమెరికా సైన్యానికి చెందిన కల్నల్ బెంజామిన్ జాక్‌మ్యాన్ బలగాలను ఉద్దేశించి ప్రసంగించారు.

**NSD**

## CHENNAI- FINANCE MINISTER

జీవితంలో ముందడుగు వేయడానికి విద్య అత్యుత్తమ మార్గమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం అనిశ్చితి వాతావరణం నెలకొందని, అనేక

యుద్ధ పరిస్థితుల వల్ల ఆర్థిక పరిస్థితులు అస్థిరంగా కనిపిస్తున్నాయని చెప్పారు. అయితే, భారత ఆర్థిక వ్యవస్థ 7.8 శాతం వృద్ధితో స్థిరంగా, బలంగా పురోగమిస్తోందని పేర్కొన్నారు. అనేక అంతర్జాతీయ పెట్టుబడులకు వేదికగా నిలిచిన తమిళనాడు దేశ ఆర్థిక వ్యవస్థకు గణనీయంగా తోడ్పడుతోందని తెలిపారు. నేటి పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా AI శిక్షణ కేంద్రాలలో నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సీతారామన్ విద్యార్థులకు సూచించారు.

NSD

**EVE RAJANTH- VIMARSH**

రక్షణ దళాలు - పరిశోధన, అభివృద్ధి సంస్థలు, పరిశ్రమల మధ్య నిరంతర సహకారంతోనే రక్షణ రంగంలో స్వయం సమృద్ధి సాధ్యమవుతుందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని త్వరగా స్వీకరించడానికి, భారతదేశ రక్షణ తయారీ వ్యవస్థను బలోపేతం చేయడానికి విస్తృతమైన చర్చలు, సంయుక్త అభివృద్ధి, ఉత్పత్తి అవసరమని అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ... క్షిపణుల నుండి రాడార్ల వరకు, యుద్ధ విమానాల నుండి జల అంతర్గాముల వరకు, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ సిస్టమ్‌ల నుండి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వరకు ప్రతి రంగంలో డిఆర్‌డిఓ తన సామర్థ్యాలను నిరూపించుకుందని చెప్పారు.

**బైట్ ... రాజ్ నాథ్ సింగ్, రక్షణ మంత్రి**

గత కొన్నేళ్లుగా రక్షణ రంగంలో వినూత్న సంస్కరణలు వచ్చాయని, అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నామని మంత్రి తెలిపారు. రక్షణ రంగంలో భారత్ దిగుమతులపై ఆధారపడకుండా, స్వయంసమృద్ధి వైపు అడుగులు వేసేందు పలు చర్యలు తీసుకున్నామని మంత్రి తెలియజేశారు.

NSD

SC-EDUCATION

14 ఏళ్లలోపు పిల్లలకు విద్య లేదా మతపరమైన బోధనలను అందించే పాఠశాలలు, సంస్థలను క్రమబద్ధీకరించడానికి దాఖలైన వినతిపై సుప్రీంకోర్టు ఉత్తర్వులను అమలు చేయలేదని దాఖలైన పిటిషన్పై స్పందించాలని పాఠశాల విద్య కార్యదర్శిని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ అంశంపై నాలుగు వారాల్లోగా సమాధానం ఇవ్వాలని న్యాయస్థానం పేర్కొంది. తన వినతిపత్రంపై కార్యదర్శి ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తూ దాఖలైన కోర్టు ధిక్కార పిటిషన్ను విచారించిన న్యాయస్థానం ఈ ఆదేశాలు ఇచ్చింది.

NSD

## IMD WEATHER-EVE

దేశంలోని పలు రాష్ట్రాల్లో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, పంజాబ్, సబ్ హిమాలయన్ పశ్చిమ బెంగాల్, కేరళ, మాహే ప్రాంతాలలో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. అండమాన్ నికోబార్ దీవులు, బీహార్, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాలలో రాగల రెండు రోజుల పాటు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే అరుణాచల్ ప్రదేశ్ , అస్సాం, మేఘాలయ, సిక్కిం తో సహా ఈశాన్య భారతదేశంలోని పలు ప్రాంతాల్లో కూడా ఈ రోజు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

NSD

## CRICKET - IND VS AFG

ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో నిన్న రాత్రి జరిగిన రెండో టి 20 అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లో భారత్- ఆఫ్ఘనిస్తాన్‌పై ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ విజయంతో

మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను భారత్ 2-0 తేడాతో గెలుచుకుంది. టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న భారత్, ఆఫ్ఘనిస్తాన్‌ను నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 159 పరుగులకే పరిమితం చేసింది. ఆఫ్ఘనిస్తాన్ బ్యాటర్లలో కెప్టెన్ ఇబ్రహీం జద్రాన్ 33 బంతుల్లో 37 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. భారత బౌలర్లలో నితీష్ కుమార్ రెడ్డి మూడు వికెట్లు , అర్‌షదీప్ సింగ్ రెండు వికెట్లు పడగొట్టాడు. అనంతరం 160 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ , కేవలం 14.5 ఓవర్లలోనే 3 వికెట్లు కోల్పోయి 163 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది. నితీష్ కుమార్ రెడ్డికి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది.

NSD

---------------------------------------------------------------------------------------------

**SHUKLA MP-I 16.09.2026**

**GOVT - UPI**

Government has clarified that there will be no charges at all for person-to-person (P2P) UPI transactions, irrespective of the amount transferred. Finance Ministry said that payments to merchants up to two thousand rupees along with transactions covered under the zero Merchant Discount Rate (MDR) framework for small merchants, will also remain free. The Ministry said that consequently, approximately 96 percent of all P2M transactions will remain unaffected. It said that MDR will apply only to specified merchant transactions above two thousand rupees. The Ministry said that MDR is neither a tax nor a charge collected by the government or National Payments Corporation of India (NPCI). It is distributed among payment ecosystem participants, including banks and payment application providers, to support the operation and continued expansion of the UPI ecosystem. NPCI has said that a revised UPI Merchant Discount Rate framework has been introduced on select merchant transactions, effective from 15th of next month, while keeping UPI free for consumers. Our correspondent reports said that a dedicated fund for promoting use of UPI

by small merchants will be set up with contribution of 5 percent of total MDRcollections. The Ministry said that MDR framework has been introduced under the Payment and Settlement Systems Act, 2007, following detailed deliberations by the UPI Steering Committee on the applicable rates, operational arrangements and consumer safeguards. The framework seeks to strengthen the long-term sustainability of UPI while keeping payments free for individuals and protecting small merchants.

**CB/AKSHIT/0535**

**SHUKLA MP-II**

**16.09.2026**

**CRICKET - IND VS AFG**

In Men's Cricket, India defeated Afghanistan by seven wickets in the second T20 International at the Arun Jaitley Stadium in Delhi last night, to take an unassailable 2-nil lead in the three-match series. Chasing a target of 160 runs, India comfortably reached 163 for 3 in 14.5 overs. Sanju Samson top-scored with a blistering 57 off 22 balls, while Abhishek Sharma contributed 39 runs off 19 balls. Ishan Kishan remained unbeaten on 38 off 23 balls to guide India home. Earlier, put into bat Afghanistan posted 159 for 8 in their stipulated 20 overs. Captain Ibrahim Zadran was their top scorer, making 37 runs off 33 balls. For India, Nitish Kumar Reddy claimed three wickets, while Arshdeep Singh took two wickets. Reddy was adjudged Player of the Match. India had won the toss and elected to field. The third and final match of the series will be played at the same venue in Delhi tomorrow.

**RUPESH/NET/0425**

**BISHAL EP-I 15.09.2026**

**IMD WEATHER-EVE**

The India Meteorological Department (IMD) has forecast heavy rainfall over Delhi, Haryana, Chandigarh, Punjab, Sub Himalayan West Bengal, Kerala and Mahe tomorrow. According to IMD, heavy rainfall accompanied with thunderstorms, lightning and gusty winds is likely to prevail over Andaman and Nicobar Islands, Bihar, Tamil Nadu, Puducherry and Karaikal during the next two days. North Eastern parts of India including, Arunachal Pradesh, Assam, Meghalaya and Sikkim are also likely to witness heavy rainfall tomorrow.

**<><>SAUMYA/BHANU/1946**

**SHUKLA MP-I 16.09.2026**

**INDIA-US JOINT EXERCISE**: The 22nd edition of India-US joint military exercise Yudh Abhyas began yesterday at Auli in Uttarakhand. The opening ceremony of the exercise was held at Auli Foreign Training Node in Uttarakhand. The exercise is simultaneously being conducted at Auli in Uttarakhand and Mahajan Field Firing Range in Rajasthan. The exercise seeks to bolster interoperability among the two forces and address emerging challenges while further strengthening the bilateral defence partnership. The exercise is aimed at enhancing the joint military capability of both armies for employment of Integrated Battle Groups in mountainous and semi-mountainous terrain, with emphasis on infantry-dominated operations. Defence Ministry said, it will strengthen interoperability,

facilitate exchanges of best operational practices and strengthen joint planning and execution. Technology infusion will form a key focus area. The training will include the employment of drones and autonomous systems for surveillance and reconnaissance as well as demonstration of contemporary weapon systems will be undertaken at Mahajan Field Firing Ranges. Subject Matter Experts from both Armies will also exchange views on emerging technologies and developments in multi-domain warfare.

Maj Gen Amaresh Gunjan, General Officer Commanding, 14 Infantry Division and Col Benjamin Jackman, Commander, 1st Infantry Brigade Combat Team, 11th Airborne Division, US Army, addressed the participating contingents comprising 600 personnel from each side.

**CB/SJA/PTI/PIB/0412**

**BISHAL** **EP-I**
**15.9.26**

**JAISHANKAR - ICWA**

External Affairs Minister Dr S Jaishankar today laid emphasis on India's strong commitment to multi-polarity, which emanates from independent stance and belief in strategic autonomy. Delivering the valedictory address of Silver Jubilee Celebration of Indian Council of World Affairs in Delhi, Dr Jaishankar expressed confidence that India is destined to rise in a turbulent world. He underscored the contemporary trends shaping India's diplomacy and nation's growing economy and capabilities in the last decade, and its implications for global engagement. The External Affairs Minister said Indian diplomacy will always have peace and development as its central agenda.

**(S/B JAISHANKAR - https://x.com/ANI/status/2099834556673294349?s=20)**

**<><>Suparna/2011 hrs**

**BISHAL EP-1 15.09.2026**

**EVE RAJANTH- VIMARSH**

Defence Minister Rajnath Singh today emphasisied that self reliance in defence sector can be achieved through seamless collaboration among the Defence Forces, Research and Development institutions and the industry. He called for greater dialogue, co-development and co-production to accelerate technology adoption and strengthen India's defence manufacturing ecosystem. Addressing the DRDO-Industry Synergy Meet, 'VIMARSH 2026' in New Delhi, Mr Singh said that DRDO has demonstrated its capabilities in every field, from missiles to radars, combat aircraft to submarines, electronic warfare system to Artificial Intelligence.

**BYTE- RAJNATH SINGH**

The Defence Minister said that the reforms witnessed in the defence sector over the past few years are unprecedented and several game-changing decisions have also been taken. These include the Positive Indigenisation List, the Make in India initiative, iDEX, ADITI and the decision to allocate 25 percent of the Defence Research and Development budget to the private sector. Mr Singh asserted that these measures have been taken to ensure that India does not remain dependent on imports in the defence sector, but moves towards self-reliance.
**><>ANKIT/SHIVANG/1655 HRS**

**GAURAV :: MADHVI DP-I 15-09-2026**

**CHENNAI- FINANCE MINISTER**

Union Finance Minister Nirmala Sitharaman has said that education is

one of the best constructions to improve in life. Delivering her keynote address, she said that uncertainty is prevailing all over the World. Quoting the various war-like situations in the World, she said that economical situations seem to be unstable. But the Indian economy is having a steady and solid growth in the Country with a 7.8 percent. She said that Prime Minister Narendra Modi's leadership has been remarkably strong in the global scenario. She said that Tamil Nādu has been a host to several international investments which has been contributing to the Nation's economy. She urged the students to get skilled at AI training centres which is apt for the present demands of the Industry.

**Joy/ Chennai/ MAIL/ 1348 HRS**

**BISHAL EP-1 15/09/2026**